2023, ఫిబ్రవరి నెల సంచిక

# తమసోమా జ్యోతిర్గమయా...

.....చీకటి నుంచి వెలుగులోనికి

Monthly Magazine of Karimnagar Lions Club, Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital, Rekurthi, Karimnagar

Published by Lion Konda Venu Murthy pmjf, Chairman, Lions Club of Karimnagar, Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital

Technical Support by Lion Galipelli Venkat, LC Karimnagar Manair

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

### చైర్మెన్ గారి సందేశం



**ప్రియమైన లయన్స్ మిత్రులకు నమస్కారం**

తమాసోమాజ్యోతిర్గమయా 2వ ఈ–మ్యాగజైన్‌కు స్వాగతం.

ఈ ఆసుపత్రి ప్రారంభించి 35 సంవత్సరాలు అయినందున, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 20, 2023 రోజున 35 వసంతాల సంబురాలు నిర్వహించడం చాలా సంతోషకర విషయం. డాక్టర్లు మరియు అస్పత్రి సిబ్బంది ఈ సంబురాలులో సంతోషంగా పాలుపంచుకోవడం ఆనందించదగిన విషయం. డాక్టర్లను మరియు సిబ్బందిని తగు రీతిగా సన్మానించుకోవడం మరిచిపోని సందర్భం.

ఈ కార్యక్రమానికి PID విజయ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా రావడం మన ఆసుపత్రికి మరిచిపోలేని విషయం అలాగే యం. విద్యాసాగర్ రెడ్డి గారు కౌన్సిల్ చైర్మన్ మల్టీపుల్ MD320 గారు రావడం సంతోషకర విషయం మరియు DG టీం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావడం సంతోషకర విషయం.

మీ

**లయన్ కొండా వేణు మూర్తి**

చైర్మన్– లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్,
డా. భాస్కర్ మాధెకర్ ఉదార కంటి ఆసుపత్రి,
రేకుర్తి.
Email: kvm5678@gmail.com
Mobile: 63097 20222

### లయన్ మిత్రులకు స్వాగతం

తమసోమా జ్యోతిర్గమయా పాఠకులకు స్వాగతం. గత నెల నుండి మేము ప్రారంభించిన ఈ పత్రికకు లయన్ పాఠకులనుండి మంచి స్పందన తెలియజేడడం జరిగినది. పాఠకులందరికి ప్రత్యేక ధన్యవాదములు. కరీంనగర్ లయన్స్ క్లబ్ డా॥ మాడేకర్ చారిటెబుల్ కంటి ఆసుపత్రి యొక్క సేవలను మరింత విస్తఅత పరచాలనే ఉద్దేశ్యం తో ఈ పత్రికద్వారా

ఇక్కడ జరిగే నెలవారి కార్యక్రమాలను తెలియజేయాలని సంకల్పించడం జరిగినది. మీయొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము. ఆరోగ్య సేవల ధరలు విపరీతమైన రీతిలో పెరుగుతున్నందున మన ప్రాంత ప్రజలకు అతితక్కువ ఖర్చుతో అత్యుత్తమమైన సేవలందించాలనే ఉద్దేశ్యంతో మీ యొక్క సూచనలు సలహాలు మరియు సహకారం కోరుచున్నాము. మన హాస్పిటల్‌లో డైరెక్ట్ వచ్చే రోగులతో పాటు క్యాంపుల ద్వారా వచ్చే వారికి మంచి వైద్యం అందించడం జరుగుతుంది. క్యాంపులు అవసరమైన వారు ట్రస్ట్ వైస్ చైర్మెన్ లయన్ చిదుర సురేష్ గారిని సంప్రదించి ముందుగానే రిజర్వ్ చేసుకోవాలి. ఎన్ని క్యాంపులైన నిర్వహించడానికి హాస్పిటల్ సిబ్బంది తయారుగా ఉన్నారు. అంతే కాకుండా తెలిసినవారెవరైనా కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని డైరెక్టుగా (Walk in Patient) వస్తే వారికి కూడా వైద్య సేవలు అందించడం జరుగుతుంది. బీద వారికి (Below Poverty Line) ఉచితంగా నేత్రా వైద్య సదుపాయం అందించడం జరుగుతుంది. గతంలో మేము నిర్వహించిన సమావేశానికి వచ్చిన వారికి రిఫరల్ కార్డ్స్ ఇవ్వడం జరిగినది. మీరు ఆ కార్డు ఇచ్చి పంపితే తప్పకుండా వారికి ఉచితంగా నేత్రా వైద్యం అందించడం జరుగుతుంది.

మనకున్న ఈ నేత్రా సంబంద సేవలను మీ క్లబ్ తరపున నిర్వహించి మీ యొక్క సేవా కార్యక్రమాలను పెంచుకోవాలని తెలియజేస్తున్నాము. సర్వేంద్రియానాం నయనం ప్రధానం. కంటి చూపు ప్రసాదించడం ఒక మహెూన్నతమైన కార్యక్రమం మనమంతా ఈ సేవాభాగ్యంలో భాగస్వామ్యులవుదాం. వచ్చే నెల సంచికతో మళ్ళీ కలుద్దాం...

**కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాడేకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రి**

# 35వ వార్షికోత్సవ సంబురాలు

కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాడేకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రి ప్రారంభించి 35 సంవత్సరాలు అయిన సందర్భాన ఫిబ్రవరి 20, 2023 రోజున ఆసుపత్రి ఆవరణలో సంబురాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా PID విజయ్ కుమార్ గారు, మన మల్టిపుల్ జిల్లా కౌన్సిల్ చైర్మెన్ M.విద్యాసాగర్ రెడ్డి గారు విచ్చేసినారు.

మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న రేకుర్తి కంటి ఆసుపత్రి సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వి.విజయ్‌కుమార్ రాజు అన్నారు. రేకుర్తిలోని డా. మాడేకర్ లయన్స్ క్లబ్ ఉదార కంటి ఆసుపత్రి ప్రారంభించి 35 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి రిఫ్రాక్షన్ రూం, రోగుల వేచియుండు గదులను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజు మాట్లాడుతూ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా రేకుర్తిలో డాక్టర్ మాడేకర్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఉదార కంటి ఆసుపత్రి ఏర్పడిందన్నారు. 35 ఏళ్లుగా 7,27,892 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 89,324 మంది పేదలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు అందించిన ఘనత ఆసుపత్రికి దక్కుతుందన్నారు. గ్రామాలు, పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ కంటి సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించడం గొప్ప పరిణామన్నారు. వైద్య రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ కంటి వైద్య సేవలు విస్తరించడం శభపరిణామన్నారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ రేకుర్తి ఆసుపత్రి మరింత అభివఅద్ధి పథంలో నడవాలని అకాంక్షించారు. ఆసుపత్రి ట్రస్టు బోర్డు చైర్మన్ కొండ వేణుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ చైర్మన్ ఎం.విద్యాసాగర్ రెడ్డి, జిల్లా గవర్నర్ ఆర్.నారాయణరెడ్డి, ఎన్.వెంకటేశ్వర్‌రావు, ట్రస్టు బోర్డు సభ్యులు చిదుర సురేష్, ప్రకాష్‌హెుల్లా, బమ్మ పవన్‌కుమార్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. టి.మురళీధర్ రావు, ఆసుపత్రి వైద్యులు విజయ్ దేశ్‌ముఖ్, పి.శ్వేత, ఎం.స్వాతి, కె.హారిక, స్వాతిశ్రీ, మహమూనా, విజిటింగ్ వైద్యులు తులసి ప్రియ, పావనిరెడ్డి, సింధులతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గన్నారు. అనంతరం వైద్యులు, ఆసుపత్రి సిబ్బందిని ఘనంగా సన్మానించి ట్రస్టు బోర్డు సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేసారు.

# 35వ వార్షికోత్సవ సంబురాలు















# 35వ వార్షికోత్సవ సంబురాలు





















# 35వ వార్షికోత్సవ సంబురాలు


















## ప్రత్యేక నేత్ర సేవలు మరియు నిపుణులైన డాక్టర్ల సందర్శన సమయాలు

గ్లకోమా, డయాబెటీస్ రెటినోపతి మరియు మెల్లకన్నులకు సంబందించిన నిర్ధారణ మరియు చికిత్సల కొరకు ప్రత్యేక నిపుణులైన వైద్యులు ఈ కింద తెలిపిన రోజులలో మన లయన్స్ ఉదార కంటి ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారు.

**మార్చి నెల**

- డయాబెటీస్ రెటీనా సేవలు - 16 మార్చి

**ఏప్రిల్ నెల**

- డయాబెటీస్ రెటీనా సేవలు - 6 ఏప్రిల్
- గ్లకోమా సేవలు - 6 ఏప్రిల్
- మెల్లకన్ను సేవలు - 4 ఏప్రిల్

# నేత్రజ్యోతి

### .....కంటి చూపును బహుమతిగా ఇవ్వండి

మేము చేస్తున్న నేత్ర యజ్ఞంలో భాగంగా సేవా భావం కలిగిన మిత్రులందరిని భాగస్వామ్యం చేయాలనే తలంపుతో నేత్రజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు కేవలం రెండు వేల రూపాయలు చెల్లించినట్లయితే వారి పేరుమీద కానీ లేదా వారు సూచించిన వారి పేరు మీద కానీ ఒక నిరుపేదకు ఒక IOL సర్జరీ చేయడం జరుగుతుంది. ఇలా ఎంతమందికైనా రెండువేల చొప్పున ఇచ్చి పేదవారికి కంటి చూపును బహుమతిగా ఇవ్వండి. ఒక అంధుడికి చూపు ప్రసాదించడం కన్నా గొప్ప దానం ఇంకేముంటుంది.

మీయొక్క పుట్టినరోజు, పెళ్లిరోజు లేదా మీ పిల్లల పుట్టినరోజు సందర్భంగా మీరు రెండు వేలు విరాలమిచ్చి ఒక పేదవాడికి చూపును బహుమతిగా ఇవ్వండి.



# లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాఢెకర్ ఉధార కంటి ఆసుపత్రి ప్రజలకు చేరువగా నిర్వహించిన వేత్ర వైద్య శిబిరాల సమాచారం

## 1 ఫిబ్రవరి

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ మంకమ్మతోట ఆద్వర్యంలో ఫిబ్రవరి 1వ తేదీ రోజున ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఖార్ఖానగడ్డలో నిర్వహించిన క్యాంపులో 267 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగినది. అందులో 29 మంది విద్యార్థులలో దృష్టి లోపం గుర్తించి వారిని హాస్పిటల్‌కు రిఫర్ చేయడం జరిగినది. PSTలు ఇతర సభ్యులు మరియు పాఠశాల ప్రధానోధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## 2, 3 & 4 ఫిబ్రవరి

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆద్వర్యంలో ఫిబ్రవరి 2, 3 మరియు 4వ తేదీలలో సరస్వతి శిశుమందిర్ హైస్కూల్‌లో నిర్వహించిన క్యాంపులో 283 మంది విధ్యార్థులకు పరీక్షలు నిర్వహించగా 32 మంది విధ్యార్థులకు కంటి సమస్యలు గుర్తించడం జరిగినది.

## 3 ఫిబ్రవరి

లయన్స్ క్లబ్ ఆఫ్ కథలాపూర్ఆధ్వర్యంలో కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో నేత్ర వైద్య శిభిరం నిర్వహించడం జరిగినది. ఈ శిభిరంలో 117 మందికి పరీక్షలు నిర్వహించగా ఆపరేషన్ అవసరమైన 34 మందిని కంటి ఆసుపత్రికి తరలించి ఉచిత ఆపరేషన్ నిర్వహించడం జరిగినది.






## 6, 7 & 8 ఫిబ్రవరి

కరీంనగర్ మంకమ్మతోట లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో దన్‌గరివాడి ప్రభుత్వ పాఠశాల మంకమ్మతోట, కరీంనగర్‌లో మూడు రోజులపాటు 280 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించడం జరిగినది. అందులో 55 విద్యార్థులకు నేత్ర సమస్యను గుర్తించి వారిని రేకుర్తి లయన్స్ హాస్పిటల్‌కు ఉచిత వైద్యం కోసం రిఫర్ చేయడం జరిగినది.

## 9 ఫిబ్రవరి

కోరట్ల లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో కోరుట్ల పట్టణంలో నేత్రా వైద్య శిభిరం నిర్వహించడం జరిగినది. ఈ శిభిరంలో 200 పైగా వృద్దులకు పరీక్షలు నిర్వహించారు. నేత్ర సమస్యను గుర్తించి వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగినది.



## 9, 10 & 11

కరీంనగర్ మంకమ్మతోట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంకమ్మతోట ప్రభుత్వ పాఠశాలలో 395 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. నేత్ర సమస్యను గుర్తించిన 66 మంది విద్యార్థులను లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించడం జరిగినది.






## 13 ఫిబ్రవరి

కరీంనగర్ మానేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కమాన్ రోడ్, కరీంనగర్ నందు నిర్వహించిన నేత్ర శిభిరంలో 107 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా అందులో 11 మంది విద్యార్థులకు నేత్ర సమస్యను గుర్తించి వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగినది.

## 13 ఫిబ్రవరి

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయికల్ ఆధ్వర్యంలో చింతలూరు గ్రామంలో నేత్రవైద్య శిభిరం నిర్వహించి 160 మందికి పరీక్షలు చేయడం జరిగినది. ఆపరేషన్ అవసరమైన 24 మందిని కంటి ఆసుపత్రికి పంపించి ఉచిత వైద్యం అందించడం జరిగినది.



## 14 ఫిబ్రవరి

కరీంనగర్ మానేరు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హౌసింగ్ బోర్డ్ కాలనీ, కరీంనగర్ నందు నిర్వహించిన నేత్ర శిభిరంలో 65 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా అందులో 11 మంది విద్యార్థులకు నేత్ర సమస్యను గుర్తించి వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగినది.






## 15 & 16 ఫిబ్రవరి

కరీంనగర్ కాళేశ్వరి లియో క్లబ్ ఆద్వర్యంలో తీగలగుట్టపల్లి ప్రభుత్వ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలలో నిర్వహించిన నేత్ర శిభిరంలో 175 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా అందులో 30 మంది విద్యార్థులకు నేత్ర సమస్యను గుర్తించి వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగినది.

## 17 ఫిబ్రవరి

కరీంనగర్ మానేరు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కుమార్వాడి, కరీంనగర్‌లో నిర్వహించిన నేత్ర శిభిరంలో 112 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా అందులో 19 మంది విద్యార్థులకు నేత్ర సమస్యను గుర్తించి వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగినది.



## 23 ఫిబ్రవరి

లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆద్వర్యంలో జగిత్యాల పట్టణంలో నేత్రవైద్య శిభిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 175 మందికి పైగా పరీక్షలు నిర్వహించగా 20 మందికి నేత్రసమస్యలు గుంర్తించడం జరిగినది వారిని కంటి ఆసుపత్రికి పంపించి ఉచిత వైద్య సేవలు అందించడం జరిగినది.





## 23 & 24 ఫిబ్రవరి

కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో కరీంనగర్ ముకరంపురలోని ప్రభుత్వ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలలో నిర్వహించిన నేత్ర శిభిరంలో 250మంది విద్యార్ధులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా అందులో 32 మంది విద్యార్థులకు నేత్ర సమస్యను గుర్తించి వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగినది.

## 26 & 27 ఫిబ్రవరి

కరీంనగర్ మంకమ్మతోట లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ప్రభుత్వ మల్టిపర్పస్ ఉన్నత పాఠశాల ముకరంపుర, కరీంనగర్‌లో నిర్వహించిన నేత్ర శిభిరంలో 251 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా అందులో 44 మంది విద్యార్థులకు నేత్ర సమస్యను గుర్తించి వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగినది.



# కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాడేకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రి వైద్య ప్రముఖులు మరియు ముఖ్యులు డాక్టర్ విజయ్ దేశ్ముఖ్ గారితో ముఖాముఖి

నమస్తే డాక్టర్ గారు

నమస్తే

డాక్టర్ గారు మా పాఠకులకు మీ గురించి క్లుప్తంగా తెలియజేయండి.

నేను డా. విజయ్ దేశ్ముఖ్. నేను పోస్టు గ్రాడ్యుయేషన్ తర్వాత కామారెడ్డి గవర్నమెంటు హాస్పిటల్లో పనిచేశాను. తర్వాత ఇక్కడికి రావడం జరిగింది

ఈ ఆసుపత్రికి మీరు ఎలా రావడం జరిగింది, ఎందుకు రావడం జరిగింది?

నేను కామారెడ్డిలో పనిచేస్తున్నపుడు డా. మాఢెకర్ గారు నాకు ఈ లయన్స్ నేత్ర వైద్యాలయం గురించి తెలియజేయడం జరిగినది. ఇక్కడ నేత్రవైద్యులు అందుబాటులో లేనందున వారు నన్ను ఈ హాస్పిటల్లో రోగులకు వైద్య సేవలందించడానికి ఆహ్వానించడం జరిగింది. ముందుగా నన్ను ఒకసారి ఈ హాస్పిటల్ చూడడానికి ఆహ్వానించగా నేను వచ్చి చూసిన తర్వాత నాకు ఇక్కడ పేదలకు అందే సేవలు ఎంతగానో నచ్చాయి. వెంటనే నేను ఇక్కడ జాయిన్ కావడం జరిగినది. సుమారు 25 సంవత్సరాల నుండి ఇక్కడే వైద్య సేవలందిస్తున్నాను.

ఇది కేవలం పేదవాళ్లకు మాత్రమేనా లేక ఇతరులకు కూడా వైద్యం అందిస్తారా?

ఇక్కడ రెండు రకాల సేవలు ఉన్నాయి. ఉచిత సేవలు మరియు చెల్లింపు సేవలు. కేవలం పేదలకు ఉచితంగా సేవలందిస్తాము మరియు ఇతరులకు చెల్లింపుపై వైద్యం అందించడం జరుగుతుంది.

ఇక్కడి సదుపాయాల గురించి వివరంగా తెలియజేయగలరా?

ఇక్కడ నేత్రవైద్యానికి సంబంధించి అన్ని రకాల సేవలు పేదలకు ఉచితంగా అందించబడతాయి. ఈ హాస్పిటల్ 3 ఎకరాల స్థలంలో విస్తరించి ఉంది. ఇక్కడ పేషెంట్లకు సరిపడా 100 పడకలు, 5 ఆపరేషన్ థియేటర్లు 9 OT టేబుల్స్ , 6 గురు వైద్యులు, 55 మంది సిబ్బంది, అవుట్ రీచ్ క్యాంపులు నిర్వహించడానికి మరియు రోగుల రవాణా కొరకు 2 బస్సులు అందుబాటులో ఉన్నాయి.

ఇక్కడ మోతె బిందు మరియు ఇతర కంటి సమస్యలతో పాటు డయాబెటీస్ రెటినోపతి, గ్లకోమా మరియు మెల్ల కన్ను సమస్యలకు మెరుగైన చికిత్స అందిస్తాము. ఈ హాస్పిటల్ ISO9001 సర్టిఫికేట్ కూడా పొందడం జరిగింది.



ప్రజలలో ఈ ఆసుపత్రి గురించి ఏమైనా అపోహలు మీ దృష్టికి వచ్చాయా?

ప్రజలలో చాలా మంచి స్పందన వచ్చింది. మా యొక్క సేవలు ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయి. లయన్స్ క్లబ్ అంటే నేత్ర సేవలనే భావన ప్రజలలో కలిగింది.

ఇక్కడి వైద్య సేవల ఛార్జీలు ఎలా ఉన్నాయి?

ఇతర కార్పొరేట్ హాస్పిటల్స్తో పోల్చుకుంటే కేవలం 30% మాత్రమే మేము చార్జి చేస్తాము. నిరు పేదలకైతే పూర్తిగా ఉచితం.

## వైద్య సేవలలో ఉపయోగించే Parts బయట దొరికే వాటికన్నా నాసిరకం ఉంటాయా లేదా అంతకన్నా మంచివి ఉంటాయా?

మేము మంచి క్వాలిటీ కలిగిన లెన్స్ మాత్రమే వాడతాము.

## పేషెంట్లకు మీరిచ్చే సలహాలు ఏమిటి?

"సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం" కాబట్టి నేత్ర సమస్యలు గుర్తించిన వెంటనే వైద్యం చేయించుకోండి. నేత్రాలను కంటి చూపును కాపాడుకోండి.

## ఇక్కడి వైద్య సదుపాయం బయట కన్నా మెరుగైనదా?

ఖచ్చితంగా బయట కార్పొరేట్ హాస్పిటల్‌లో అందించే వైద్యం కన్నా ఏ మాత్రం తీసిపోని విధంగా మేము వైద్య సేవలందిస్తున్నాము.

అతి తక్కువ ఖర్చుతో, కేవలం సుమారు 30 శాతం ఖర్చుతో పూర్తి నాణ్యమైన వైద్యం దొరుకుతుంది.

## ఇక్కడ మీరు ఉపయోగించే మెషిన్లు కొత్త టెక్నాలజీవేనా లేక పాతపద్ధతిలో చేస్తారా?

మేము వాడే మెషిన్ల విషయంలో మేము ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాము. అత్యాధునికమైన పరికరాలతో లేజర్ మెషిన్లతో వైద్యం చేయబడుతుంది.

## ఇక్కడ పేషెంట్లకు ట్రీట్‌మెంటు పద్ధతి ఎలా ఉంటుంది?

ఇక్కడ పేదలకు అంటే Below Poverty Line ఉన్నవాళ్లకు రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు చూసి ఉచిత వైద్యం అందిస్తాము.

మేము ప్రతి వారం వివిధ గ్రామాలలో ఔట్ రీచ్ క్యాంపులు నిర్వహించి అందులో ఆపరేషన్ అవసరమున్న వారిని మా బస్సులోనే హాస్పిటల్‌కు తీసుకొచ్చి ఆపరేషన్ చేసిన తర్వాత వారిని వారి వారి గ్రామాల్లో మా బస్సులోనే దింపి వస్తాము. ఒక పేషెంటుతో వెంట ఒక సహాయకుని కూడా తీసుకువస్తాము. వీరికి ఇక్కడ ఉండే మూడు రోజుల పాటు ఉచిత వైద్యంతో పాటు ఉచిత వసతి మరియు ఉచిత భోజనం అందిస్తాము. ఆపరేషన్‌కు పూర్వం



మరియు తర్వాత పేషెంట్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తాము. వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా తెలియజేస్తాము.

## మీకు ఏమైనా టార్గెట్లు లేదా పరిమితులు ఉంటాయా?

ఇక్కడ మేము వైద్య సేవలు వ్యాపారం కోసం చేయడం లేదు కాబట్టి మాకు ఎలాంటి టార్గెట్లు ఉండవు. అంతే కాకుండా మేము అందించే సేవలకు ఎలాంటి పరిమితులు లేవు అనగా మా సేవల కోసం ఎంత మంది వచ్చినా అందరికీ వైద్యం అందించడమే మా లక్ష్యం.

## మేనేజ్‌మెంటు గురించి తెలియజేయండి.

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాఢేకర్ ఛారిటీ ఐ హాస్పిటల్ మేనేజ్‌మెంటు మాకు చక్కని దిశా నిర్దేశం చేస్తూ మాకు కానీ పేషెంట్లకు కానీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కని పరిపాలనా విధానాన్ని కొనసాగిస్తోంది. ఇటీవలే నూతనంగా బాధ్యతలు తీసుకున్న లయన్ కొండా వేణుమూర్తి చక్కటి కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు.

## చివరగా పేషెంట్లకు మీరు అందించే సందేశం...

నేను పేషెంట్లకు మరియు ప్రజలకు తెలియజేసేదేమిటంటే ఈ సంస్థ కరీంనగర్ లయన్స్ క్లబ్‌చే లాభాపేక్ష లేకుండా అందరికీ నాణ్యమైన నేత్ర వైద్య సేవలందించాలనే ఉద్దేశ్యంతో నెలకొల్పినది. నేత్ర సమస్యలున్న ప్రతి ఒక్కరూ మా వైద్య సేవలను అందుకోవాలని సూచిస్తున్నాను.

# వివిధ దినపత్రికలలో కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాడేకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రి సేవల గురించిన వార్తా కథనాలు


DE

ALMANAC TODAY

Sunday: 19/02/2023 Year: Sri Subhakritu Aayanam: Uttarayanam
Rutuvu: Hemantha Masam: Maghamu Paksham: Bahula Tithi: Chaturdashi 04.18 pm
Nakshatram: Sravana 02.44 pm Durmuhurtham: 04.44 pm - 05.30 pm
Varjyam: 06.14 pm - 07.38 pm Rahukaalam: 04.30 pm - 06.30 pm

WEATHER WATCH

MIN 17°C MAX 32°C
FORECAST Sunny

Sunrise 06.40 am
Sunset 06.19 pm
Moonrise 05.54 am
Moonset 05.25 pm

newindianexpress.com


# Restoring sight, transforming lives

**NAVEEN KUMAR TALLAM**
@Karimnagar

EYECARE is in the news these days with the State government screening lakhs of people under the Kanti Velugu programme, while others, such as YouTube celebrity Jimmy Donaldson, popularly known as 'MrBeast', paying for the eye surgeries of 1,000 people.

However, the Lions Club of Karimnagar Dr Bhaskar Madhekar Charitable Eye Hospital, in Rekurthi, on the outskirts of Karimnagar, has been around since February 20, 1988 and serving the marginalised from rural areas of the State.

Visitors to the organisation's website are greeted by a quote by Hellen Keller, the American author, disability rights advocate, political activist and lecturer, who was the inspiration for the hospital. A message by Dr Madhekar points to the lack of proper eye care for villagers in the 'backward regions of north Telangana'. With the motto to serve the poor and needy, the hospital has helped transform the lives of many. In the past 35 years, it has carried out 89,324 free surgeries and screened over 7.27 lakh people apart from conducting 896 outreach camps.



A staffer of the Dr Bhaskar Madhekar Charitable Eye Hospital checks a patient



Speaking to *TNIE*, hospital chairman Konda Venu Murthy credits the doctors and staff for 'being able to give wings to such an ambitious initiative'. The doctors and staffers, who truly embody the spirit of service, will be felicitated soon, he adds.

While cataract is one of the most significant issues affecting the sight of the Indian population, Murthy says they also have a retina department and centres to treat glaucoma and squint. Recently, they carried out eye screening camps in government schools and found that about 30 per cent of the students have sight issues. Spending too much time watching content on smartphones and other devices and lack of nutritious food impair the children's sight, he adds.

With six experienced doctors and 58 medical staffers, the institution is on par with corporate hospitals, Murthy says, adding that they recently installed the latest equipment such as the IOL Master, among others.

He assures that they will continue holding camps in government schools but desires to make eye care affordable even for residents in rural pockets of the State.

ఆంధ్రప్రభ




↑ రేకుర్తి ఆస్పత్రి

# చీకటిలో చిరుదీపం |7|

- 35 ఏళ్లలో 7లక్షల 27వేల మందికి కంటి పరీక్షలు
- తెలంగాణలోనే ఆదర్శం.. రేకుర్తి కంటి ఆస్పత్రి
- పీవీ నుంచి జీయర్ వరకు ఆస్పత్రి సందర్శన
- ఈ నెల 21న వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సిద్ధం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**సమాజసేవే లక్ష్యంగా,** స్వచ్ఛందంగా కార్యక్రమాలు చేస్తున్న లయన్స్ క్లబ్ సేవలు కరీంనగర్ జిల్లాలో 1973లో ప్రారంభమయ్యాయి. 50 ఏళ్లుగా సభ్యుల సహకారంతో అన్ని వర్గాలకు సాయం చేస్తున్నారు. రేకుర్తిలో కంటి ఆస్పత్రి నిర్మించి 35 ఏళ్లు కావస్తున్న సందర్భంగా సేవలను ప్రపంచానికి చాటేందుకు సభ్యులు సిద్ధమవుతున్నారు. 1981లో రేకుర్తిలోని 3.30 ఎకరాల ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి ఆస్పత్రి నిర్మించారు. డాక్టర్ మదేకర్ ముందుండి ఎన్నో సేవలందించారు. ఆయన మరణించిన తర్వాత లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా.భాస్కర్ మదేకర్ ఐ హాస్పిటల్‌గా మార్చారు. పేదవారికి కంటిచూపును అందిస్తూ ఆస్పత్రి చీకటిలో చిరుదీపంగా నిలుస్తోంది.

- ప్రభన్యూస్ బ్యూరో, ఉమ్మడి కరీంనగర్

Date: 20/02/2023, Edition: Karimnagar, Page: 1
Source : https://epaper.prabhanews.com/

ఆంధ్రప్రభ
www.prabhanews.com | epaper.prabhanews.com

# చీకటిలో చిరుదీపం

- 35 ఏళ్లలో 7లక్షల 27వేల మందికి కంటి పరీక్షలు
- తెలంగాణలోనే ఆదర్శం రేకుర్తి కంటి ఆసుపత్రి
- పీవీ నుంచి జీయర్ వరకు..
- ఈ నెల 21న వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సిద్ధం

**(ప్రభన్యూస్ బ్యూరో, ఉమ్మడి కరీంనగర్):**
సమాజసేవే లక్ష్యంగా పెట్టుకొని, స్వచ్ఛందంగా కార్యక్రమాలు చేస్తున్న లయన్స్ క్లబ్ సేవలు కరీంనగర్ జిల్లాలో 1973లో ప్రారంభమయ్యాయి. కరీంనగర్ లయన్స్ క్లబ్ 50 సంవత్సరాలుగా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా, సభ్యుల సహకారంతో నిధులను సమకూర్చుకుంటూ, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ఇతర వర్గాలకు సాయం అందేలా ముందుకుసాగుతున్నారు. ఈసంస్థ రేకుర్తిలో కంటి ఆసుపత్రి నిర్మించి 35 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా సేవలను ప్రపంచానికి చాటేందుకు సభ్యులు సిద్ధమవుతున్నారు. కంటి చూపు ప్రాధాన్యం గుర్తించిన లయన్స్ క్లబ్ సభ్యులు మరింత విస్తృత ప్రచారానికి సిద్ధమవుతున్నారు. 1981లో రేకుర్తిలోని 3.30 ఎకరాల ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసి కంటి ఆసుపత్రి నిర్మించారు. డాక్టర్ మడేకర్ ముందుండి ఈ ఆసుపత్రి నిర్మించారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 20, 1988 డాక్టర్ భాస్కర్ మాథేకర్ మరణించిన తరువాత ఆయన గౌరవార్థం దానిని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాఢేకర్ ఛారిటబుల్ ఐ హాస్పిటల్ గా మార్చారు. కరీంనగర్ లయన్స్ కంటి ఆసుపత్రి అంటేనే తెలంగాణకు తలమానికం. తెలంగాణే కాదు వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వైద్య సేవలకు వస్తుంటారు. పేద వారికి ఎందరికో కంటి చూపును అందించిన ఈ ఆసుపత్రి చీకటిలో చిరుదీపమని చెప్పవచ్చు. ఈ ఆసుపత్రి సేవల ను ఎందరో ప్రశంసించారు. పీవీ నర్సింహరావు మానవ వనరుల అభివృద్ధి మంత్రిగా ఉన్న సమయంలో ఈ ఆసుపత్రిని సందర్శించారు. ఎందరో ముఖ్యమంత్రులు, కేంద్ర, రాష్ట మంత్రులు ఈ ఆసుపత్రిని సందర్శించారు. త్రిదండి చినజీయర్ స్వామి ఈ ఆసుపత్రిని సందర్శించి ప్రశంసించారు.



**-7, 27,892 మంది రోగులను పరీక్ష**

అనుభవజ్ఞులైన వైద్యులు, అధునాతన యంత్రాంగాలను అందుబాటులోకి తెచ్చారు. ఏడు లక్షల మందికి పైగా సాధారణ కంటి వైద్యం 1.55 లక్షల మందికి పైగా ఉచితంగా ఆపరేషన్లు చేసి పేదలకు అండగా నిలిచారు. జనవరి 31,2023 నాటికి, 7, 27,892 మంది రోగులను పరీక్షించారు. మొత్తం 8646 ఔట్‌రీచ్ క్యాంపులు, 89324 ఉచిత శస్త్ర చికిత్స నిర్వహించారు. 68237 చెల్లింపు కేసులు మొత్తం 1,57,561 శస్త్ర చికిత్సలు నిర్వహించారు. వారంలో 4 క్యాంపులు నిర్వహిస్తున్నారు. కంటిశుక్లం శస్త్ర చికిత్స కాకుండా అందుబాటులో ఉన్న అరుదైన సేవలైన రెటీనా విభాగం, గ్లాకోమా మరియు స్క్వింట్‌లను పరిచయం చేశారు. ఆసుపత్రిలో అధునాతన పరికరాలు అందుబాటలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు చేరువయ్యేందుకు విజన్ సెంటర్లను ప్రారంభించారు. ఆరుగురు అనుభవజ్ఞులైన వైద్యులు మరియు 58 మంది పారామెడికల్ సిబ్బంది మరియు గ్రామీణ ప్రాంతాల నుండి రోగులను తీసుకురావడానికి 2 బస్సులు ఉన్నాయి. ట్రస్ట్ బోర్డు అన్ని విధాలుగా అప్‌డేట్ చేయడానికి ఈ రోజు ప్రయత్నిస్తోంది. 35 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

**రెటీనా సేవలు ప్రారంభం..**

అవసరం ఉన్నవారికి కళ్లద్దాలు తక్కువ ధరకు అందిస్తున్నారు. మారుమూల గ్రామాలకు కూడా వెళ్లి నేత్ర వైద్యం అందిస్తున్నారు. నవంబర్ 1,2022 నుంచి రెటీనా చికిత్సలు ప్రారంభించనున్నారు. దూరప్రాంతాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే రోగులు, వారి బంధువులకు భోజనం అందక చాలా ఇబ్బందులు పడుతుంటారు. డబ్బులు పెట్టి హోటల్లో తినలేక కడుపు మార్చుకొని ఉండేవారు. అలాంటి వారికి ఆకలి బాధను తీర్చాలనే ఉద్దేశంతో గత సంవత్సరం నుంచి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి బుధవారం 300 మందికి ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రతి శనివారం మార్కెట్లోని గాంధీ రోడ్డులో 300 మందికి అన్నదానం చేస్తున్నారు.

**లయన్స్ సేవలు అమోఘం..**

1973లో అక్టోబర్‌లో డాక్టర్ భాస్కర్ మాదేకర్, అధ్యక్షుడిగా, మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న ప్రధాన కార్యదర్శిగా ప్రారంభించిన కరీంనగర్ లయన్స్ క్లబ్ 50 ఏళ్ళు పూర్తి చేసుకుంది. వావిలాలపల్లి లో పార్కును అభివృద్ధి చేశారు. 20 ప్రభుత్వ పాఠశాలల్లో సిమెంట్ నీటి ట్యాంకులు, తీగల గుట్టపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్న లయన్స్‌క్లబ్ కంటిఆసుపత్రి ఏర్పాటు గుర్తింపును తెచ్చింది.

**లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఛారిటబుల్ ఐ హాస్పిటల్ ఒక దూరదృష్టి గల వైద్యుడు..**



డాక్టర్ భాస్కర్ మాఢేకర్ మరణించిన తరువాత ఆయన గౌరవార్థం మేము దానిని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాఢేకర్ ఛారిటబుల్ ఐ హాస్పిటల్ గా మార్చాము. ఈ ఆసుపత్రి ఫిబ్రవరి 20, 1988 సంవత్సరంలో స్థాపించబడింది, ఇప్పుడు మేము పేద మరియు నిరుపేదలకు సమాజ సేవలో 35 సంవత్సరాలు పూర్తి చేయబోతున్నాము. ఈ గొప్ప రోజును పురస్కరించుకుని మేము ఫిబ్రవరి 21న ఆసుపత్రి ఆవరణలో వైద్యులు మరియు సిబ్బందిని ఘనంగా సత్కరిస్తున్నాము.

**- కొండ వేణు మూర్తిచైర్మన్‌లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్‌డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార కంటి ఆసుపత్రి**



వైద్య సేవలు

Date: 20/02/2023, Edition: Karimnagar, Page: 7
Source : https://epaper.prabhanews.com/

# ప్రజా సేవలో రేకుర్తి ఐ హాస్పిటల్



**మన తెలంగాణ /కరీంనగర్ రూరల్:** లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఛారిటబుల్ ఐ హాస్పిటల్ ఒక దూరదృష్టి గల వైద్యుడు డాక్టర్ భాస్కర్ మాధేకర్ మరణించిన తరువాత ఆయన గౌరవార్థం మేము దానిని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాధేకర్ ఛారిటబుల్ ఐ హాస్పి టల్ గా కొత్తపల్లి మండలంలోని రేకుర్తిలో ఏర్పాటు చే సి పేరును మార్చారు. ఈ ఆసుపత్రి 2021988 సంవత్సరంలో స్థా పించబడింది. ఇప్పుడు మేము పేద , నిరుపేదలకు సమాజ సేవలో 35 సంవత్సరాలు పూర్తి చేయబోతున్నాము. ఈ గొప్ప రోజును పురస్కరించుకుని మేము 2122023న ఆసుపత్రి ఆవరణలో వైద్యులు ,సిబ్బందిని ఘనంగా సత్క రిస్తున్నాము. 3112023 నాటికి, మేము 7, 27,892 మంది రోగులకు సేవలు అందించాము. మేము 8646 ఔట్‌రీచ్ క్యాంపులు, 89324 ఉచిత శస్త్రచికిత్సలు,68237 చెల్లింపు కేసులు మొత్తం 1, 57,561 శస్త్రచికిత్సలు జరిగాయి. వారంలో 4 క్యాంపులు నిర్వహిస్తున్నాం. కంటిశుక్లం శస్త్రచికిత్సలు కాకుండా, మేము అందుబాటులో ఉన్న అరుదైన సేవలైన రెటీనా విభాగం, గ్లాకోమా , స్క్వింట్‌లను చేసి నిరుపేదలకు సేవలు అందిస్తున్నాం. మా వద్ద 3 ఫాకో మెషీన్లు, ఐఓఎల్ మాస్టర్,ఓసిటి వంటి పరికరాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు చేరువయ్యేందుకు విజన్ సెంటర్లను ప్రారంభించాము . మాకు ఆరుగురు అనుభవజ్ఞులైన వైద్యులు , 58 మంది పారామెడికల్ సిబ్బంది , గ్రామీణ ప్రాంతాల నుండి రోగులను తీసుకురావడానికి 2 బస్సులు ఏర్పాటు చేసి పేదలకు అందుబాటులో తెచ్చి సేవలను అందిస్తున్నాం. మా ట్రస్ట్ బోర్డు అన్ని విధాలుగా అప్‌డేట్ చేయడానికి ఈ రోజు ప్రయత్ని స్తోంది.ఈ ఐ అసుపత్రి 35 ఏళ్ల పూర్తి చేసుకుంది.నిరు పేదలకు నిరంటకంగా సేవలను అందిస్తుంది.

# పేదల కళ్లలో వెలుగులు!

**రేకుర్తి ఆస్పత్రి స్థాపించి 35 ఏళ్లు**

ఈనాడు, కరీంనగర్

న్యూస్‌టుడే– కరీంనగర్ వైద్యవిభాగం

ఉచిత సేవలతో పేదలకు దన్నుగా నిలుస్తున్నారు.. కంటి చూపు మెరుగుకు చికిత్స అందించడమే కాకుండా.. శస్త్రచికిత్సల బాధ్యతా తీసుకుంటున్నారు.. రేకుర్తి లయన్స్ క్లబ్ ఆస్పత్రి ద్వారా ఆదర్శంగా సేవలు అందిస్తున్నారు.. 35 ఏళ్లుగా నిర్విరామ సేవలు అందిస్తున్న ఈ ఆస్పత్రి లక్షలాది మందికి బాసటగా నిలిచిన వైనంపై ప్రత్యేక కథనం.

కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 1988 ఫిబ్రవరి 20న ఈ కంటి ఆస్పత్రి ఏర్పాటు చేశారు. ఈ ఆస్పత్రి ఏర్పాటు కోసం విశేషంగా కృషి చేసిన డాక్టర్ బాస్కర్ మాడేకర్ పేరిట ఈ చారిటీ ఆస్పత్రిలో వైద్యసేవల్ని ప్రారంభించారు. ఉత్తర తెలంగాణలో ప్రత్యేక గుర్తింపును అందుకున్న ఈ దవాఖానాలో ఇప్పటి వరకు 7,27,892 మందికి కంటి పరీక్షల్ని నిర్వహించారు. ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మారుమూల గ్రామాల నుంచి నిత్యం బాధితులు తమ కంటి సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇక్కడికి వస్తుంటారు. శుక్లాలతోపాటు గ్లకోమా ఇతర రకాల ఇబ్బందులను తొలగించేందుకు 89,324 మంది పేదలకు ఉచితంగా ఇక్కడ శస్త్రచికిత్సలను నిర్వహించారు.



ఆస్పత్రిలో వైద్య పరీక్షలు

గ్రామాల్లో శిబిరాలను నిర్వహించడం మొదలు వారిని ఆస్పత్రికి తీసుకువచ్చి ఆహారాన్ని అందించి వైద్యచికిత్స అనంతరం సొంతూరికి ఆస్పత్రికి చెందిన బస్సుల్లోనే పంపిస్తున్నారు. ఇందుకోసం 58 మంది పారా మెడికల్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేస్తుండగా.. కరీంనగర్ బస్టాండ్ నుంచి ఒక బస్సును బాధితుల కోసం నడుపుతున్నారు. మరో బస్సు ఆయా గ్రామాల వారీగా బాధితులను తీసుకొచ్చేందుకు వినియోగిస్తున్నారు. 2022 అక్టోబరు 31న ఒకే రోజున 122 మందికి ఇక్కడి వైద్యులు శస్త్రచికిత్సల్ని నిర్వహించి ఘనతను చాటారు.



**మాటల్లో చెప్పలేని అనుభూతి** : 25 ఏళ్లుగా ఇక్కడ వైద్య వృత్తిలో ఉన్నా. నిత్యం 150-200 మంది ఓపీ చూస్తున్నా. పల్లెల నుంచి వచ్చే బాధితులకు ఈ తరహా సేవ చేయడం మంచి అనుభూతి. కొన్ని క్లిష్టమైన కేసులను చూసినప్పుడు చాలా బాధేస్తది. వారికి అన్ని రకాలుగా ఆత్మస్థైర్యాన్ని నింపుతాం. ఇక్కడ సేవలు అందిస్తున్నందుకు సంతోషంగా ఉంది. **- విజయ్ దేశ్‌ముఖ్, ఆస్పత్రి వైద్యుడు**



**ఆధునిక పరికరాలతో.. :** మూడున్నర దశాబ్దాలుగా అలుపెరగని సేవలో తరిస్తున్నాం. లయన్స్ క్లబ్ స్ఫూర్తిని చాటుతున్నాం. చారిటీ సభ్యులమంతా సమన్వయంతో ఆస్పత్రిని అభివృద్ధి చేస్తున్నాం. ఆధునిక పరికరాలను బాధితుల పరీక్షల కోసం వినియోగిస్తున్నాం. బయట వందలాది రూపాయలు ఖర్చు చేసుకోవాల్సిన పరీక్షలు ఇక్కడ ఉచితంగా చేస్తున్నాం. అన్ని రకాల వసతితోపాటు మెరుగైన సేవల్ని అందిస్తున్నాం. ఇక్కడ పరిశుభ్రతపై గతంలో ఐఎస్‌వో గుర్తింపు కూడా అందింది. భవిష్యత్తులో పేదలకు మరిన్ని సేవలు అందిస్తాం.

**-కె.వేణుమూర్తి, రేకుర్తి ఆస్పత్రి ఛైర్మన్**

# సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం: డాక్టర్ భాస్కర్

వకుళాభరణం భానుప్రకాష్
( ప్రజాతీర్పు ప్రతినిధి కరీంనగర్ )

" సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం " అన్నారు పెద్దలు.శరీర అవయవాలు అన్నీ ఎంత చక్కగా ఉన్నా కళ్ళులేని జీవితం మాత్రం ఊహించ లేనిది. ప్రకృతి అందాలను వీక్షించాలన్న, అద్భుత మైన ఈ సృష్టిని ఆస్వాదించాలన్నా కళ్ళు ఎంతో అవసరం. ఇంత అమూల్యమైన, నేత్రాలు లేక ఎంతో మంది జీవితం అంధకార బందురంలో మగ్గుతున్నది. కంటి జబ్బుల పై అవగాహన లేక కొందరు, ఆర్థిక ఇబ్బందుల పరంగా మరి కొందరు, పట్టించుకునే వారు లేక కొందరు, వైద్య సదుపాయాలు అందుబాటులో లేక ఇంకొందరు ఇలా ఎందరెందరో అందత్వంతో జీవితాన్ని ఆస్వాదించ లేక చీకటి జీవితాన్ని వెల్లదిస్తున్నారు. ఇటువంటి వారి కోసమే మేమున్నాము అంటూ సేవా దృక్పథంతో ముందుకు వచ్చి వేలాది మంది జీవితాల్లో వెలుగు నింపుతున్న రేకుర్తి ఉదార కంటి ఆసుపత్రి ఔదార్యాన్ని ఔరా అని ఎంతో మంది కొనియాడుతున్నారు. అటువంటి అందుల జీవితాల్లో వెలుగు నింపేందుకే పురుడు పోసుకున్నది లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఉదార కంటి ఆసుపత్రి. 1988 ఫిబ్రవరి 22 తేదీన ఆవిర్భవించిన చారిటబుల్ ఐ ఆస్పత్రి తదనంతరం ఆసుపత్రికి వెన్నెముకగా ఉండి అత్యున్నత సేవలు అందించిన డాక్టర్ భాస్కర్ మడేకర్ గౌరవార్థం ఆయన పేరుతో రూపాంతరం చెందినది. గడిచిన మూడున్నర దశాబ్దాలుగా లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపినది. ఆసుపత్రి ఆవిర్భవించి నేటికీ 35 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బుధవారం నాడు ఆసుపత్రి ఆవరణలో వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఆసుపత్రి చేపట్టిన కార్యక్రమాలపై సింహావ లోకణం. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఆధునిక సౌకర్యాలు, అత్యాధునాతన పరికరాలు, అత్యంత నిపుణులైన వైద్యులు, సుశిక్షితులైన,సేవా దృక్పథంతో పనిచేసే సిబ్బంది, ప్రశాంతమైన, విశాలమైన, పచ్చని వాతావరణంతో రేకుర్తిలో అలరారుతున్న డాక్టర్ భాస్కర్ మాడేకర్ చారిటీ ఐ ఆస్పత్రి నేడు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచినది. గ్రామీణ ప్రాంత ప్రజలకు క్యాంపుల ద్వారా ఉచిత వైద్యము, ఉచిత రవాణా, భోజన సౌకర్యము, చక్కని ఆతిథ్యము, అంతో ఇంతో ఆర్థిక స్తోమత ఉన్నవారికి ప్రైవేటు వైద్యంతో పోల్చితే సుమారు 30 శాతం ఖర్చులతో ఆధునిక పరికరాలతో వైద్య సేవలు శస్త్ర చికిత్సలు అందిస్తున్నారు. ఆసుపత్రి ఆవిర్భవం నుండి గడిచిన జనవరి 2023 నాటికి 7, 27,892 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు., 8646 ఔట్‌రీచ్ క్యాంపులు ఏర్పాటు చేసి 89324 మంది పెదాలకు ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించారు. 68237 చెల్లింపు కేసులతో మొత్తం 1,57,561 శస్త్రచికిత్సలు జరిగాయి. ప్రతి వారంలోమారుమూల గ్రామాల్లో నాలుగు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. కంటిశుక్లాలు, శస్త్రచికిత్సలు మాత్రమే కాకుండా, అరుదైన సేవలైన రెటీనా విభాగం, గ్లాకోమా, స్క్వింట్‌లను సైతం నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో 3 ఫాకో మెషీన్లు, ఐఓఎల్ మాస్టర్, ఓసిటి వంటి అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు చేరువయ్యేందుకు విజన్ సెంటర్లను సైతం నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో ఆరుగురు అనుభవజ్ఞులైన వైద్యులు, 58 మంది పారామెడికల్ సిబ్బంది, గ్రామీణ ప్రాంతాల నుండి రోగులను తరలించేందుకు 2 బస్సులు అందుబాటులో ఉన్నవి . నిరంతర పర్యవేక్షణ, అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సదా అందుబాటులో ఉంటారని కమిటీ చైర్మన్ కొండా వేణుమూర్తి తెలిపారు. మాజీ శాసన సభ్యులు బొమ్మ వెంకటేశ్వర్లు, డాక్టర్ అనంతరెడ్డి, స్వర్గీయ డాక్టర్ భాస్కర్ మాడేకర్ తదితరుల నేతృత్వంలో మూడున్నర దశాబ్దాలుగా అందులకు సేవలందిస్తున్న వారిలో లయన్ కోలన్నారెడ్డి, ప్రకాష్ హెల్ల, బొమ్మ పవన్ కుమార్, చిదురాల సురేష్, మురళీధర్ రావు తదితరులు ఆస్పత్రి అభివృద్ధికి ఎంతో శ్రమిస్తున్నారు.









THE HANS INDIA

# Rekurti Eye Hospital bringing light in lives for decades

- Former PM PV Narsimha Rao visited this hospital
- Many CMs, Union and State Ministers and Tridandi Chinajiyar Swamy visited this hospital and praised its services

(THIRUNAGARI VENKATESHWARA SWAMY)
KARIMNAGAR

AIMING at community service, the Lions Club, which is conducting voluntary programmes is preparing to share its services to the world on the occasion of 35th anniversary of the construction of an eye hospital in Rekurthi.

Recognising the importance of eyesight, the Lions Club members are gearing up for a wider campaign. In 1981, 3.30 acres of government land in Rekurthi was purchased and an eye hospital was constructed by Dr Bhaskar Madekar.




Rekurti Eye Hospital

After the death of Dr. Madekar on February 20, 1988, in his honour the Lions Club of Karimnagar was named as Dr Bhaskar Madekar Charitable Eye Hospital. It has become popular in the State. People come here from different places for medical services besides Telangana.

It gave eyesight to the poor. Many have praised the services of this hospital. Former PM PV Narsimha Rao visited this hospital when he was the Minister of Human Resource Development. Many CMs, Union and State Ministers and Tridandi Chinajiyar Swamy visited this hospital and praised its services.

Around 7, 27,892 patients have been examined so far by experienced doctors and advanced machinery was made available. More than seven lakh people received general eye treatment and more than 1.55 lakh people underwent free eye operations.

There are six experienced doctors and 58 paramedical staff and two buses to bring patients from rural areas. Today the Trust Board is trying to update in every way. On the occasion of completing 35 years, arrangements have been made to organise the celebrations.

Since last year, Lions Club has been giving food to 300 people in the government hospital every Wednesday and feeding 300 people in the Gandhi Road in the market every Saturday.

Karimnagar Lions Club, started in October 1973 by Dr. Bhaskar Madekar as President and former MLA Bomma Venkanna as General Secretary, completed 50 years. A park has been developed in Vavilapalli.

21/02/2023 WARANGAL Pg 03

# పాఠకుల స్పందన

మీ కంటి ఆసుపత్రి సేవలు అభినందనీయం ఈ అభివృద్ధికి కఋషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.

మీ ఆసుపత్రిని చూసి ఉత్తేజితులమైన మేము బెల్లంపల్లి నందు ఒక కంటి ఆసుపత్రి ఏర్పాటు చేసిన విషయం మీకు తెలుసు. కానీ అనుకున్నంత ఆశించినంత సేవలు అందించలేకపోతున్నాము.

మీ ఆసుపత్రికి నాదో చిన్న సలహా ఆరోగ్య శ్రీ నందు కంటికి సంబంధించిన 36 రకాల జబ్బులకు డబ్బులు చెల్లిస్తారు దీనిని అమలు చేస్తే మరింత మంది రోగులకు సహాయకారిగా ఉంటుంది అలాగే పారా మెడికల్ కోర్సులు కూడా ప్రారంభిస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి మరియు సేవలు పెరుగుతాయి ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

**లయన్ కట్కూరి సత్యనారాయణ**
LC బెల్లంపల్లి

Read lions club of Karimnagar Dr.Madhekar Charitable Eye Hospital e magazine.
Kindly accept my hearty congratulations for the very thought of bringing out e magazine of hospital. It is very much in keeping with the changing trends. The information provided is very comprehensive and complete. Hope it will reach more people through this platform and maximum number will be able to utilize your hospital's complete eye care facilities apart from routine cataract. Kudos to the whole team. All the best.

**Dr. Raghuraman**
LC Karimnagar

లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ లయన్ డాక్టర్ భాస్కర్ మాఢెకర్ చారిటేబుల్ ఐ హాస్పిటల్ రేకుర్తి కరీంనగర్ నుండి ఈ –మ్యాగీజీన్ జనవరి 2023 నుండి తెలుగులో ప్రప్రథమంగా వెలువడడం ఎంతో ముదావహం, ఆసుపత్రి ట్రస్ట్ బోర్డు నిరంతరం నిర్వహిస్తున్న కృషికి నిదర్శనం. ఆసుపత్రిలో జరుగుచున్న వైద్య పరమైన విశేషాలు – వైద్య పరమైన సలహాలు ఎప్పటికప్పుడు ఈ పత్రిక ద్వారా ప్రజల ముందుంచడం కూడా ఎంతో ముదావహం. కరీంనగర్ లయన్స్ క్లబ్ సభ్యులు చేసుకొన్న సేవల పుణ్యం ఇది, తన ఏబది సంవత్సరాల సేవల ప్రతిఫలం ఇది.

ఈ సంవత్సరం ఘనంగా జరుపుకొనే స్వర్ణ ఉత్సవాల సేవల కిరీటంలో ఈ కంటి ఆసుపత్రి ఒక కలికితురాయి.

“సర్వేంద్రియాణం నయనం ప్రధానం” అన్నట్లు ఈ కంటి ఆసుపత్రి కరీంనగర్‌లో నెలకొల్పడం, క్లబ్ సభ్యుల, దాతల, ముఖ్యంగా సేవలపై మక్కువగల, నిరంతర పరిశ్రమ, కర్తవ్య పరాయణతో కృషి చేస్తున్న హాస్పిటల్ ట్రస్ట్ బోర్డు మరియు క్లబ్ సభ్యుల సహకారంతో, ప్రభుత్వ సహకారంతో, లయన్స్ ఇంటర్నేషనల్, 320 మల్టిపుల్, 320-G జిల్లా సహకారంతో, నిపుణులైన డాక్టర్ల బృందం, సిబ్బందిచే ఊహించరాని ఉన్నతికి ఎదిగి ఈ నెల ఫిబ్రవరి ఇరువది తేదీ నాటికి ముచ్చటగా ముప్పది ఐదు ఏళ్ళు పూర్తి గావించుకొని, ఈ ఏడు లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ జరుపుకొనే ఏబది ఏళ్ల సేవల సంబరాల్లో దీపస్తంబంగా నిలిచి కరీంనగర్ జిల్లా ప్రజలతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రశంసలను అందుకోబోతున్నది ఈ లయన్స్ ఐ హాస్పిటల్.

ఈ మ్యాగజైన్‌లో పొందుపరచిన అమోఘమైన కంటి సేవల వివరాలు, ఆసుపత్రి చేర్మెన్ లయన్ కొండా వేణు మూర్తి మరియు ట్రస్ట్ బోర్డు మెంబర్ల కృషి ఎంతో శ్లాఘనీయం, ఈ ప్రాంత కంటిరోగులకు సుందర స్వప్నం. అందరి సహకారంతో ఈ కంటి ఆసుపత్రి మరింత ముందుకు సాగిపోవాలని మనసారా ఆకాంక్షిస్తూ......

**Lion E. సింగమరాజు**
LC కరీంనగర్

## Lions Club of Karimnagar
## Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital
## February performance.

- Total OP saw: 2100
- Total outreach camps: 19
- Total surgeries performed: 911
- Free surgeries: 328
- Payment surgeries: 583
- Number of schools camps organized:13
- A Total number of students screened: 1904
- Students referred to an eye hospital for vision error: 262
- Number of Retina OP: 36
- Number of OCTs: 20
- Number of injections given to retina patients: 8
- Number of Glaucoma patients: 18
- Number of VFA: 4
- Number of layers: 2
- Number of Squints OP: 19
- Number of squint surgery performed :1

కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. భాస్కర్ మాఢెకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రి సేవల విస్తరణలో భాగంగా, ఒక నూతన సేవను ప్రారంభించబడినది. ఇంతవరకు మన వద్ద లేనటువంటి మెల్ల కన్ను (Squint) చికిత్స ఇటీవలే ప్రారంభించబడినది. ఈ మెల్ల కన్ను చికిత్స కొరకై ప్రత్యేక వైద్య నిపుణులైన డాక్టరు గారు ప్రతి నెల ఒక రోజు విచ్చేస్తున్న విషయం మీకు తెలిసినదే. ఫిబ్రవరి మాసంలో ఎంతో మంది పరీక్షలు చేయించుకోవడం జరిగినది. అలాగే ఒక మెల్ల కన్ను పేషెంటుకు సర్జరీ చేసి మెల్లకన్ను సమస్యను విజయవంతంగా సరిచేయడమైనది.

**మెల్లకన్ను చికిత్సకు ముందు**



**మెల్లకన్ను చికిత్స తర్వాత**









# కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి

- మా హాస్పిటల్ గత 35 సంవత్సరాల నుండి కంటి సంరక్షణ మరియు కంటిశుక్లం సమస్యలను తగ్గించడంలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తోంది
- అన్ని ఫాకోఎమల్సిఫికేషన్ శస్త్ర చికిత్సలు కేవలం నామమాత్రపు రేటుతో అత్యాధునికమైన కంటి సంరక్షణను అందిస్తుంది.
- ప్రతి నెలా క్రమం తప్పకుండా SICS శస్త్రచికిత్సలు చేస్తున్నాము
- **వారానికి నాలుగుసార్లు** ప్రజలవద్దకు వెళ్ళి క్యాంపులను నిర్వహిస్తున్నాము
- నేత్ర శిభిరాలలో మాత్రమే కాకుండా వారానికి 2 రోజులు ఉచిత వాక్ ఇన్ శస్త్రచికిత్సలు చేస్తున్నాము.
- **దయాబెటీస్, రెటినోపతి, గ్లకోమా మరియు మెల్లకన్ను** సమస్యలకు మేము చికిత్స చేస్తున్నాము.
- ఇన్ పేషెంట్లకు సరిపడా మొత్తం **100 పడకలు** అందుబాటులో ఉన్నాయి
- మొత్తం ఆపరేషన్ థియేటర్లు 8 మరియు 9 OT టేబుల్స్ అందుబాటులో ఉన్నాయి
- మొత్తం **వైద్యులు 6**
- మొత్తం **సిబ్బంది 55**
- ISO 9001 సర్టిఫికెట్ పొందడం జరిగినది
- ISO 9001 గ్రీన్ సర్టిఫికేట్ పొందడం జరిగినది
- రోగులను రవాణా చేయడానికి 2 బస్సులు ఉన్నాయి
- ఆసుపత్రి 3 ఎకరాల్లో విస్తరించి ఉంది
- ఆసుపత్రికి ఇచ్చే విరాళాలు ఇన్‌కమ్‌టాక్స్ 80G నుండి మినహాయించబడ్డాయి

